
పవర్‌గ్రిడ్ అధికారులతో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

రైతులకు నష్టం కలిగించొద్దు

» రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర

కడ్తాల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): హైటెన్షన్ విద్యుత్ లైన్ ఏర్పాటుతో కడ్తాల రైతులకు నష్టం జరుగకుండా చూడాలని రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ కోరారు. సాగులో ఉన్న భూముల మీదుగా టవర్లు, లైన్ ఏర్పాటు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని, ఈనేపథ్యంలో అలైన్‌మెంట్ మార్చేలా చూడాలని వారు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. కడ్తాల మండల కేంద్రానికి చెందిన 765 హైటెన్షన్ విద్యుత్ లైన్ భూ నిర్వాసితులు ఇటీవల రవిచంద్ర, జైపాల్ యాదవ్‌లతో కలిసి ఢిల్లీలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను కలిశారు. తమకు అన్యాయం జరుగకుండా చూడాలని ఆయనను అభ్యర్థించారు. దీంతో స్పందించిన కేంద్ర మంత్రి.. రైతులకు నష్టం జరగకుండా చూడాలని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సీజీఎం బిపిన్ బిహరిరథ్, సీనియర్ కన్సల్టెంట్ అశోక్, డీజీఎం సంతోష్‌లు ఆదివారం హైదరాబాద్‌లోని ఎంపీ రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో భూనిర్వాసితులు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల మండల నాయకులతో సమావేశమయ్యారు. డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కడారి రామకృష్ణ, పిప్పళ్ల వెంకటేశ్, పెంటారెడ్డి, పర్వతాలు, శివరామకృష్ణ, శ్రీరాములు, సత్యం, అభిషేక్‌రెడ్డి, రాజు, రాజేందర్‌యాదవ్, యాదయ్య, కేశవులు గౌడ్ ఉన్నారు.


మల్లాపూర్‌లో పోలీసుల కవాతు

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా..

మల్లాపూర్, సంగెం, కొత్తపేట గ్రామాల్లో పోలీసు కవాతు

కొత్తూర్/కేశంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ జి.నర్సయ్య ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరికీ భయపడకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామస్తులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలు కాపాడేందుకు గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గోపాలకృష్ణ, సత్యాశీలారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపేట, సంగెం గ్రామాల్లో..

కేశంపేట మండల పరిధిలోని సంగెం, కొత్తపేట గ్రామాలలో ఆదివారం పోలీసులు పరేడ్ నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి కేశంపేట సీఐ నరహరి ఆధ్వర్యంలో మండలంలో శాంతి భద్రతలకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాలలో ప్రత్యేక దళ సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ను ఎవరైనా అతిక్రమిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కాసుల వేట!

పంచాయతీ ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థుల తిప్పలు

పంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలనే దృఢ సంకల్పంతో అభ్యర్థులు ఉన్నారు. ఖర్చు ఎంతైనా చేసి పదవి దక్కించుకోవాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఇందుకోసం అభ్యర్థులు అప్పుకోసం అన్వేషణ సాగిస్తున్నారు. షాద్‌నగర్, చేవెళ్ల శివారు గ్రామపంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. కోటి రూపాయలు వెచ్చించేందుకైనా సిద్ధమవుతున్నారు. ఎన్నికల ఖర్చు కోసం అప్పు కావాలని భూమి పత్రాలు, చెక్కులు పట్టుకొని వడ్డీ వ్యాపారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. మరి కొందరు తమ ఇంట్లో బంగారు ఆభరణాలను కుదవ పెడుతున్నారు.

- అప్పు కావాలని భూమి పత్రాలు, చెక్కులతో వడ్డీ వ్యాపారుల వద్దకు పరుగు
- గెలుపు కోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడని అభ్యర్థులు
- షాద్‌నగర్, చేవెళ్ల శివారు పంచాయతీల్లో రూ.కోటి వెచ్చించేందుకు సిద్ధం
- గ్రామాల్లో రూ. 25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు అంచనా
- ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి వ్యూహాలు

షాద్‌నగర్/ చేవెళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు పోటీలో నిలిచే అభ్యర్థులు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ఓటుకు నోట్లు ఎన్నయినా సరే ఈ ఎన్నికల్లో గెలిచితీరాలనే కసితో ఉన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కుదురకపోవచ్చనే భావనతో ఎన్ని లక్షలు ఖర్చు చేసైనా సరే గెలవాలనే యోచనలో ఉన్నారు. అప్పు కోసం భూమి పత్రాలు.. చెక్కులు చేతబూని వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. మరి కొందరు అభ్యర్థులు ఆయా పార్టీల అధినేతల వద్దకు వెళ్లి.. అన్నా గెలిచి తమ పార్టీ సత్తా ఏంటో చూపుతామని, కొంత ఆర్థిక సహాయం చేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులు ఓటర్ల దగ్గరకు వెళ్లి ఇప్పటి నుంచే మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా అసెంబ్లీ ఎలక్షన్స్‌ను తలపించేలా పోటీ నెలకొంది. టీస్టాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లలో ఎక్కడ చూసినా ఎన్నికలపై చర్చ కొనసాగుతోంది.


ఎలికట్టలోని ఓ టీస్టాల్ వద్ద మంతనాలు జరుపుతున్న నాయకులు (ఫైల్)

కోటి రూపాయలు వెచ్చించేందుకు సిద్ధం

షాద్‌నగర్, చేవెళ్ల శివారు గ్రామపంచాయతీల్లో పోటీ

మిగతా 8వ పేజీలో...


గోవిందాయిపల్లిలో సమావేశమైన తండా వాసులు

గోవిందాయిపల్లి ఏకగ్రీవం..

కడ్తాల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండలం గోవిందాయిపల్లి తండా గిరిజనులు ఏకమయ్యారు. గ్రామ పెద్దలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, తండావాసులు ఆదివారం గ్రామ కూడలిలో సమావేశమై సర్పంచ్ పదవితో పాటు ఉపసర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేశారు. మాజీ సర్పంచ్‌లు రాము నాయక్, చత్రు నాయక్, తండా పెద్దలు మన్యనాయక్, సాయిలాల్ నాయక్, నిరంజన్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పదవి ఆశిస్తున్న వారి వివరాలు తీసుకున్నారు. తండాకు చెందిన ముగ్గురు సర్పంచ్ పదవికి పోటీ పడ్డారు. వారితో తండా వాసులు చర్చించి చివరకు రాజీ మార్గం ద్వారా సర్పంచ్ పదవి జానురమేశ్‌నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ రతన్‌నాయక్‌లకు ఇవ్వాలని నిర్ణయించారు. రెండు పదవులకు ఇద్దరే నామినేషన్ వేయాలని తీర్మానించారు. దీంతో గోవిందాయిపల్లి తండా సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులు ఏక గ్రీవం కానున్నాయి. దీంతో తండా వాసులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు సంతోష్ నాయక్, రాజేందర్, వెంకట్ నాయక్, శంకర్‌నాయక్, రాములు, భాస్కర్, సికిందర్, నిరంజన్, మల్లేశ్, దేశ్యనాయక్ తదితరులు ఉన్నారు.


సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఈక్వాలిటీ రన్‌లో చిన జీయర్‌స్వామి

సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో

ఈక్వాలిటీ ఫర్ రన్

» హాజరైన చిన జీయర్‌స్వామి

శంషాబాద్ రూరల్, నవంబర్ 30(ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, ముచ్చింతల్ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఆదివారం ఈక్వాలిటీ ఫర్ రన్-2025ను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి రామానుజ జీయర్‌స్వామి ఆధ్వర్యంలో ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ రన్‌లో యువకులు, వేద పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్‌లో పాల్గొన్నవారికి స్వామీజీ మంగళ శాసనములు అందజేశారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ.. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ రోజు వ్యాయామం, ధ్యానం తప్పక చేయాలన్నారు. అనంతరం రన్‌లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అహోబిల జీయర్‌స్వామి, దేవానాథ జీయర్‌స్వామి, వేద పాఠశాల విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

5,709

తొలి విడతలో భారీగా నామినేషన్లు

- చివరిరోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు
- అర్ధరాత్రి వరకు కొనసాగిన స్వీకరణ ప్రక్రియ
- సర్పంచ్‌కు 1,169, వార్డు పదవులకు 4,540



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) : జిల్లాలో తొలి విడతలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. షాద్‌నగర్, రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో కొత్తూరు, నందిగామ, కేశంపేట్, కొందుర్గు, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, శంషాబాద్ మండలాల పరిధిలో 174 సర్పంచ్ పదవులకు 1169 నామినేషన్లు రాగా, 1530 వార్డు సభ్యుల పదవులకు 4540 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల దాఖలు చేసేందుకు శనివారం ఆఖరు రోజు కావడంతో చివరగా భారీ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు క్లస్టర్ కేంద్రాలకు తరలి వచ్చారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగిన విషయం తెలిసిందే. సర్పంచ్ పదవులకు మొదటి రెండు రోజుల్లో 348 నామినేషన్లు దాఖలు కాగా, చివరి రోజైన శనివారం 821 నామినేషన్లు వచ్చాయి. అదే వార్డు సభ్యుల పదవులకు మొదటి రెండు రోజులు 807 నామినేషన్లు రాగా, చివరి రోజు 3733 నామినేషన్లు దాఖలు చేశారు. ఇదిలాఉంటే, ఆదివారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగింది. సోమవారం అభ్యంతరాలు స్వీకరించి మంగళవారం పరిష్కరించనున్నారు.

పంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

» శంషాబాద్ డీసీపీ రాజేశ్


ఆమనగల్లులో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీపీ రాజేశ్

ఆమనగల్లు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ పరంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేశ్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆదివారం ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో డీసీపీ పర్యటించారు. షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐలు జానకిరాం రెడ్డి, గంగాధర్‌లతో కలిసి నామినేషన్ కేంద్రాలను, ముచ్చర్ల గేటు వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా సహాయక రిటర్నింగ్ అధికారులు కుసుమ మాధురి, సుజాత, శ్రీకాంత్‌లను గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల దాఖలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా రౌడీషీటర్లు, అనుమానితులను బైండోవర్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం, బెల్టు షాపుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేశ్, శ్రీకాంత్, చంద్రశేఖర్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత


మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

శంషాబాద్ రూరల్, నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న 40 ఎండీపీఎల్ మద్య బాటిళ్లను ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్-బెంగుళూర్ జాతీయ రహదారిపై పట్టుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి గోవా, ఢిల్లీకి అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం శంషాబాద్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ కారులో 40 బాటిళ్లు పట్టుబడ్డాయి. వాటిని అక్రమంగా తీసుకెళ్తున్నట్లు గుర్తించి సీజ్ చేశామని అధికారులు తెలిపారు. మద్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారి అంజిరెడ్డి హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను మీర్‌పేట్ ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి తరలిస్తామని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



రెండో విడత నామినేషన్లు షురూ

- చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లో జోరుగా నామినేషన్ల స్వీకరణ
- 178 సర్పంచ్ స్థానాలకు 152, 1540 వార్డు స్థానాలకు 298
- కేంద్రాల వద్ద భారీగా పోలీసు బందోబస్తు


కడ్తాల సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేస్తున్న బావండ్లపల్లి ఆనంద్

ఇబ్రహీంపట్నం/ చేవెళ్ల/ ఆమనగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. తొలిరోజు చేవెళ్ల, కందుకూరు డివిజన్ల పరిధిలో అంతంత మాత్రంగా నామినేషన్లు దాఖలయ్యాయి. చేవెళ్ల డివిజన్ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్... కందుకూరు డివిజన్ పరిధిలోని ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేయనున్న అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు పోటీపడ్డారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. అన్ని క్లస్టర్లలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరించారు. చేవెళ్ల, కందుకూరు డివిజన్ పరిధిలోని మొత్తం 178 సర్పంచ్ స్థానాలకు 152 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే 1540 వార్డు స్థానాలకు గాను 298 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో చేవెళ్ల డివిజన్ పరిధిలో మొత్తం 109 సర్పంచ్ స్థానాలకు 100 నామినేషన్లు వచ్చాయి. 945 వార్డు స్థానాలకు 209 నామినేషన్లు వచ్చాయి. అలాగే ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లిలో మొత్తం 69 సర్పంచ్ స్థానాలు ఉండగా 52 మంది నామినేషన్లు వేశారు. 594 వార్డు స్థానాలకు 89 నామినేషన్లు వచ్చాయని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. అయితే తొలిరోజు మాత్రం అంతంత మాత్రంగానే నామినేషన్లు వచ్చాయి. సోమవారం రెట్టింపు స్థాయిలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉంది. నామినేషన్ క్లస్టర్ కేంద్రాల్లోకి అభ్యర్థులను తప్ప ఇతరులను అనుమతి ఇవ్వలేదు. అయితే ఎన్నికల కేంద్రాలను మండలాల ఎన్నికల అధికారులు సందర్శించి పలు సూచనలు చేశారు.

రెండో విడత తొలిరోజు నామినేషన్ల వివరాలు

మండలం	పంచాయతీలు	నామినేషన్లు	వార్డులు	నామినేషన్లు
చేవెళ్ల	25	24	218	76
షాబాద్	41	35	352	59
శంకర్‌పల్లి	24	19	210	42
మొయినాబాద్	19	22	166	53
ఆమనగల్లు	13	11	112	17
కడ్తాల్	24	29	210	57
తలకొండపల్లి	32	12	272	15
మొత్తం	178	152	1540	298

డిసెంబర్ 5న
బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
SVC యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్
భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70 ఎంఎం - మల్కాజ్‌గిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | స్కైమాల్ - సనత్‌నగర్
ఏ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | టివోలి - సికింద్రాబాద్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | జె.పి.సినిమాస్ - చందానగర్
ఎఆర్‌టి సినిమాస్ - వనస్థలిపురం | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | ఎంపిఎం - బంజారాహిల్స్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | యుకె సినీప్లెక్స్ - నాచారం
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | విజేత 70 ఎ/సి - బోరబండ
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | విమల్ 70 ఎ/సి - బాలానగర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీలక్ష్మి క.మం. - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | ముకుంద్ 70 - మేడ్చల్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక | మరియు మీ అభిమాన థియేటర్లలో



రాంపూర్‌లో కాంగ్రెస్ ర్యాలీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పంచాయతీ ఎన్నికల్లో విపక్షాలకు పరాభవం తప్పదు

తలకొండపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో విపక్షాలకు పరాభవం తప్పదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం రాంపూర్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మొక్తాల అనంతనర్సింహులుగౌడ్‌కు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగిందని నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపర్చిన వారు 90శాతం సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుంటారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డి.ప్రభాకర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాసాచారి, కృష్ణారెడ్డి, వెంకటయ్య, నయీమొద్దీన్, సాబెర్, పెంటయ్య పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఖానాపూర్‌లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వారికి కండువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటనర్సింహ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు మిట్టపల్లి అంజయ్య, మోహన్‌రెడ్డి, అజీజ్, చంద్రకుమార్, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

కడ్తాల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. కడ్తాల మండలం గోర్లకుంట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం జైపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జైపాల్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను 420 హామీలు, ఆరు గ్యారంటీలపై నిలదీయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం తప్పదన్నారు. పార్టీలో చేరిన వారిలో రవి, మోహన్, శ్రీను, మున్య, శ్రీను, లక్ష్మణ్, వెంకట్రాములు, శంకర్, లక్ష్మణ్, శివ, అనిల్, వెంకటేశ్ ఉన్నారు. మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు రామకృష్ణ, లక్ష్మీనర్సింహారెడ్డి, బావండ్లపల్లి ఆనంద్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న జైపాల్‌యాదవ్



విజయవంతమైన 2వ వారం
జెపి - చందానగర్ 4.20pm
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రేక్షకుల కోరిక మేరకు సింగిల్ థియేటర్స్‌లో టికెట్ ధర 99/- మాత్రమే



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి | యాదగిరి - సంతోష్‌నగర్ | శ్రీ సాయిపూజా 70 - సూరారం
శ్రీలక్ష్మి 70 ఎంఎం - కర్మన్‌ఘాట్ | కృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | వెంకటసాయి 70 ఎ/సి - కీసర | ముకుంద్ 70 - మేడ్చల్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్

GEETHA FILM DISTRIBUTORS



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | లక్ష్మికళ - మూసాపేట్ 11.00,2.15,10.00
తాళ్లూరి - ఇసిఐఎల్ 2.00,9.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.25,9.25

ప్రచారానికి గడువు వారమే

- తాండూరు సెగ్మెంట్‌లో లక్షా 67వేల 171 మంది ఓటర్లు
- 3న గుర్తుల కేటాయింపు
- మూడు రకాల బ్యాలెట్‌లు సిద్ధం

తాండూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మొదటి విడత నామినేషన్ల పర్వ ముగిసింది. అభ్యర్థుల విత్‌డ్రా 3వ తేదీతో ముగియనుంది. ఇంకా ఎన్నికల గుర్తులు కేటాయింపుతో పల్లె రాజకీయం వేడెక్కనుంది. సర్పంచ్‌కు పింక్ రంగు బ్యాలెట్ పేపరు, వార్డు సభ్యుడికి తెలుపు రంగు బ్యాలెట్ పేపరును ఎన్నికల సంఘం కేటాయించింది. సర్పంచ్‌కు 30రకాలు, వార్డు సభ్యుడికి 30రకాల గుర్తులు కేటాయించారు. ఈనెల 3వ తేదీన విత్‌డ్రా తర్వాత సాయంత్రం 3గంటలకు ఫైనల్ లిస్టును ఆర్‌వోలు ప్రకటించిన తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. తెలుగు అక్షర క్రమంలో గుర్తులను అభ్యర్థులకు కేటాయిస్తారు. తాండూరు నియోజకవర్గంలో 149 గ్రామపంచాయతీలు ఉండగా 10గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.

బ్యాలెట్ బాక్సులు మూడు రకాలు

గ్రామపంచాయతీ ఎన్నికల్లో 300 నుంచి మొదలుకుని 8వేల వరకు ఓట్లు ఉన్నాయి. ప్రతీ గ్రామంలో 6 నుంచి 14 వార్డులున్నాయి. ఒక్కో వార్డుకు ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తారు. వార్డు ఓటర్ల ఆధారంగా మూడురకాల బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. అందులో స్మాల్, మీడియం, లార్జ్, జంబో బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. అందులో 100 ఓట్లు పట్టే బాక్సు, 200 ఓటర్లు పట్టే బాక్సు, 1000 ఓట్లకు పైగా పట్టే బాక్సులను జంబో బాక్సులుగా ఏర్పాటు చేయనున్నారు. చిన్న రకాల బ్యాలెట్ బాక్సుల్లో వందఓట్ల వరకు పడతాయి. ఒకే బ్యాలెట్ బాక్స్‌లో సర్పంచ్, వార్డు సభ్యుడిని ఎన్నుకోవడానికి రెండు ఓట్లు ఉంటాయి. 50మంది కంటే తక్కువ ఓటర్లు ఉన్న వార్డుల్లో ఈ చిన్న రకాల బ్యాలెట్ బాక్సులను ఉపయోగిస్తారు. 50మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న వార్డులకు ఈ మధ్య రకం బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తారు. 200వరకు ఓట్లు వేయవచ్చు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న వార్డుల్లో పెద్ద బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేస్తారు. 3వేల మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న గ్రామపంచాయతీల్లో పెద్ద బ్యాలెట్ బాక్సులను అందుబాటులో ఉంచుతారు.



ఓటర్ల వివరాలు

మండలం	పంచాయతీలు	ఓటర్లు
తాండూరు	33	46,646
పెద్దేముల్	38	40,828
బషీరాబాద్	39	40,987
యాలాల	39	38,710

ఓట్ల కోసమొచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

కడ్తాల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లల ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీల అమలుపై ప్రజలు నిలదీయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ముద్విన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి హరీశ్‌రావు పార్టీ కండువాలు కప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు. ఎన్నికల హామీల అమలో చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించడంలో, రాష్ట్ర హక్కులను కాపాడడంలో రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలున్నా రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీనీ తీసుకురాలేదన్నారు. రాష్ట్రంలో అబివృద్ధి పరుగులు పెట్టాలంటే కేసీఆర్‌తోనే సాధ్యం అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం తథ్యం అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్, నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, జి.వెంకటేశ్, వినోద్, గోపాల్, పంతూనాయక్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సామాజిక సేవలతోనే కీర్తి

కడ్తాల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సేవలను బట్టే ఒక మనిషికి కీర్తి లభిస్తుందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, ఉమ్మడి ఆమనగల్లు మండలానికి పంతూనాయక్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మైసిగండిలో ఆదివారం డీసీసీబీ చైర్మన్ మామిండ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి రవి పర్యటించారు. సోమవారం పంతూనాయక్ వర్ధంతి నేపథ్యంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. పేదల, గిరిజనుల శ్రేయస్సుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి పంతూనాయక్ అన్నారు. మైసిగండి మైసమ్మ ఆలయ అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని ఎంపీ చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బలపర్చిన వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిరోలి, తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, నాయకులు అరుణ్, భాస్కర్, సీత, ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, జవహర్‌లాల్, హీరాసింగ్, తులసీరామ్, శేఖర్‌గౌడ్ ఉన్నారు.



పంతూనాయక్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ మల్లు రవి



రేగడిదోస్వాడలో రైతులతో మాట్లాడుతున్న భాస్కర్

అసైన్డ్ రైతులకు పట్టాలివ్వాలి

షాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి):మండలంలోని రేగడిదస్వాడ, మక్తగూడ గ్రామాల్లోని అసైన్డ్ రైతులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కాడిగళ్ల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల భూములు లాక్కొని పెట్టుబడిదారులకు కట్టిపెడుతోందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం వారిదే కాబట్టి వెంటనే రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ భూములను లాక్కోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, లేని పక్షంలో ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవేందర్, రాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

టెట్ నుంచి భాషా పండితులకు మినహాయింపునివ్వాలి

పెద్దేముల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): టెట్ పరీక్ష నుంచి భాషాపండితులకు మినహాయింపునివ్వాలని పండిత పరిషత్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు, ఎజాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని నేతాజి గురుకుల పాఠశాలలో ఆదివారం రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ పెద్దేముల్ మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ.. టెట్‌పరీక్ష నుంచి భాషా పండితులకు మినహాయింపు కోసం రాష్ట్రశాఖ కృషిచేస్తోందన్నారు. ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. 1/2005 యాక్ట్ రద్దు కోసం న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. ఇతర సబ్జెక్టులతో సమానంగా ఉన్నత పాఠశాలలో భాషా ఉపాధ్యాయులను నియమించడం, ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియమించడం లాంటి పనులు చేయాల్సి ఉందని చెప్పారు. జీవో 2, 3లను కాపాడుకుంటూ మిగిలిన భాషాపండితులకు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పెద్దేముల్ మండలశాఖ అధ్యక్షుడిగా సీహెచ్.మోహన్, ప్రధానకార్యదర్శిగా పి.సుజాత, కోశాధికారిగా ఏ.జయశ్రీ, మహిళా అధ్యక్షురాలిగా పద్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు వడిచర్ల సత్యం, జిల్లా కార్యదర్శి కవిత, కన్వీనర్ మోహనయ్య, సీనియర్ ఉపాధ్యాయులు నెహ్రూచౌహాన్ పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చారిత్రక ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

మహేశ్వరం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆ ప్రభుత్వం చారిత్రక ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ జెన్నాయిగూడ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా రావిరాలకు చెందిన కోటగళ్ల రంజిత్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆలయ నూతన చైర్మన్‌ను, అలాగే డైరెక్టర్లుగా నారాయణరెడ్డి, సుప్రియ, రవీందర్, దర్శన్‌లను నియమించామన్నారు. వీరంతా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.




రంజిత్‌కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న కేఎల్లార్

బీజేపీ మెదక్ ఇన్‌చార్జిగా బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు,నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కొత్తగూడకు చెందిన బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డిని పార్టీ మెదక్ జిల్లా ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతమ్‌రావు ఆదివారం నర్సింహారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. కందుకూరు మండల, జిల్లా ప్రజలకు రాజకీయంగా సేవలందించిన ఆయనను గుర్తించి మెదక్ జిల్లా ఇన్‌చార్జిగా నియమించారని పార్టీ నాయకులు అంటున్నారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ నాయకత్వం తనపై నమ్మకంతో మెదక్ జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం సంతోషకరం అన్నారు. పార్టీ అభివృద్ధికి మరింత దృఢ చిత్తంతో పనిచేస్తానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృత్యువాత



యాచారం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్-హైదరాబాద్ రహదారిపై గున్‌గల్ రిజర్వ్ ఫారెస్టులో వాహనం ఢీకొని జింక మృతిచెందింది. ఆదివారం జింక రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. అటుగా వస్తున్న వాహనాదారులు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. ఫారెస్ట్ అధికారి నర్సింహ జింక కళేబరాన్ని ఖననం చేశారు. కాగా అటవీ ప్రాంతంలో వాహనాదారులు 25 నుంచి 40కిలో మీటర్ల వేగం కంటే ఎక్కువ వెళ్లొద్దని, వన్యప్రాణులు సంచరిస్తాయని కోరారు.



లెక్క చెప్పకుంటే అంతే..

అభ్యర్థులు పూర్తి వివరాలు ఇవ్వకపోతే తిరస్కరణే

తాండూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నియమావళిని విడుదల చేసింది. పాత నిబంధనలను మార్పు చేస్తూ, కొత్త వాటిని జత చేస్తూ ప్రణాళిక ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పూర్తి వివరాలు తెలియజేయకపోతే ఆదేశాలను ఉల్లంఘించినట్లుగా పరిగణించి నామినేషన్ల పరిశీలన సమయంలో రిటర్నింగ్ అధికారి బేషరతుగా నామినేషన్ తిరస్కరించేలా ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ చట్టం సబ్‌రూల్ - 3 ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్‌తోపాటు ఆస్తులు, అప్పులకు సంబంధించి స్వీయ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ఎన్నికల సంఘం పేర్కొంది.

అందరికీ తెలిసేలా నోటీస్ బోర్డుపై వివరాలు

అభ్యర్థుల నుంచి నామినేషన్ స్వీకరించిన తర్వాత రిటర్నింగ్ అధికారి వాటిని గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డుపై పెడతారు. అభ్యర్థులు తప్పుడు సమాచారం అందించినా, ఏదైనా అభ్యంతరాలుంటే ఓటర్లు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. వాటిని పరిశీలించాక, నియమావళి ప్రకారం లేకపోతే తిరస్కరించే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు నేర చరిత్రను వెల్లడించినట్లే ఇకపై పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వారు సైతం పూర్తి వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఆస్తులు, అప్పుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పొందుపర్చడంతోపాటు విద్యార్హత పత్రాలను అందజేయాలి. అందుకు సంబంధించి అభ్యర్థులు ఇద్దరు సాక్షుల సంతకం తప్పక తీసుకోవాలి. వీటిలో ఏ ఒక్కటి లేకున్నా అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురవుతుంది.





ఎన్నికల్లో సామాన్యుడు పోటీచేయలేని పరిస్థితి



పరిగి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నా వయస్సు 78 ఏళ్లు. 60ఏళ్ల క్రితం పరిగి పంచాయితీకి జరిగిన ఎన్నికల్లో మొదటి సారి ఓటుహక్కు వినియోగించుకున్నా. అప్పట్లో మంచితనానికి ఓట్లు వేసేవారు. ఒకమాట పెద్దలు ఎవరైనా చేబితే వినేవారు. ఫలనా వ్యక్తి మంచోడని గుర్తించి చెబితే ఆమాట విని గెలిపించేవారు. ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. రాజకీయ చైతన్యం పెరిగినా విలువలు పడిపోయాయి. మంచినాయకుణ్ణి ఎన్నుకునే పరిస్థితులు లేవు. ఒక్క వ్యవస్థను దిశానిర్దేశం చేసే ముందు ఓ మంచి నాయకుడు ఉండాలని ఆలోచించేవారు లేకుండా పోతున్నారు. ఎన్నికల ఖర్చు నాటితో పోల్చుకుంటే వందరెట్లు పెరిగింది. ఎన్నికలను కాస్ట్లీ చేశారు. మాములు వ్యక్తులు ఎన్నికల్లో తలపడే పరిస్థితి లేదు. ఓటర్లు కూడా మద్యం, డబ్బుల ప్రభావానికి దిగజారే రోజులు వచ్చాయి. సర్పంచ్ అనే వ్యక్తి పార్టీలకతీతంగా గ్రామస్తులందరినీ సమానంగా చూసే వ్యక్తి అయి ఉండాలి. ప్రలోభాలకు లోనై ఓటువేస్తే వారే ఐదేళ్లు అనుభవించాల్సి ఉంటుంది. మంచితనం, సేవాదృక్పథం ఉన్న వ్యక్తిని సర్పంచ్‌గా ఎన్నుకోవాలి.

- సీనియర్ సిటిజెన్, రిటైర్డ్ తహసీల్దార్ చిన్నయ్య

ప్రజలను మోసగించిన కాంగ్రెస్

కడ్తాల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పే సమయమొచ్చిందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారం, ఓట్ల కోసమొచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. గడ్డమీద తండాలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చిట్టి రమేశ్‌కు మద్దతుగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని, సర్పంచ్‌లుగా ఆ పార్టీ బలపర్చిన వారినే గెలిపించాలని ప్రజలను కోరారు.



గడ్డమీది తండాలో ర్యాలీలో దశరథ్ నాయక్

అర్ధ శతాబ్దం ఒకే కుటుంబం

కరన్‌కోట్‌లో సర్పంచ్‌గా బాధ్యతలు

తాండూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలో కరన్‌కోట్, జినగుర్తి, సంగెం కలాన్‌లో ఒకే కుటుంబానికి ఎక్కువ కాలం సర్పంచ్‌లుగా కొనసాగే అవకాశాన్ని గ్రామస్తులు కల్పించారు. ఒకే కుటుంబంలో గ్రామ ప్రథమ పౌరులుగా సేవ చేసే అవకాశం లభించడం విశేషం. మండలంలో అతిపెద్ద గ్రామమైన కరన్‌కోట్ గ్రామంలో గాజుల రాచప్పకు గ్రామస్తులు ఏడు సార్లు సర్పంచ్‌గా కొనసాగే అవకాశం కల్పించారు. తర్వాత ఆయన కుమారుడు గాజుల శాంత్‌కుమార్ సర్పంచ్ కాగా, తర్వాత మరో కుమారుడు గాజుల శంభు లింగంకు సర్పంచ్ అవకాశం ఇచ్చారు. తర్వాత గాజుల శాంత్‌కుమార్ భార్య గాజుల చంద్రకళకు సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం ఇచ్చారు.



కరన్‌కోట్ సర్పంచ్‌గా 7 సార్లు పని చేసిన గాజుల రాచప్ప (ఫైల్)



జిన్‌గుర్తిలో మొదటి సర్పంచ్‌గా పని చేసిన పడగల రామప్ప (ఫైల్)



సంగెం కలాన్ గ్రామంలో సర్పంచ్‌లుగా పని చేసిన తండ్రి, తల్లి, తనయుడు (ఫైల్)

జిన్‌గుర్తిలో 35 ఏళ్లుగా..

జిన్‌గుర్తి గ్రామంలో పడగల కుటుంబానికి 35 ఏళ్లుగా సర్పంచ్‌గా సేవ చేసే అవకాశాన్ని ప్రజలు కల్పించారు. గ్రామ పంచాయతీ ఏర్పాడిన మొదటిసారి పడగల రామప్పకు సర్పంచ్‌గా అవకాశం లభించింది. రెండోసారి కూడా ఆయనే సర్పంచ్‌గా కొనసాగారు. తర్వాత తన మొదటి తనయుడు పడగల కరన్‌చంద్ 1981లో సర్పంచ్‌గా పని చేశారు. తర్వాత రెండో తనయుడు ఉత్తంచంద్ 1988లో మొదటి సారి, 1995లో రెండోసారి సర్పంచ్‌గా ప్రజలు అవకాశం ఇచ్చారు. 2006లో కరన్ చంద్ తనయుడు మురళికి సర్పంచ్‌గా అవకాశం కలిగింది.

సంగెం కలాన్‌లో తండ్రి, తల్లి, తనయుడు

సంగెం కలాన్ గ్రామంలో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు సర్పంచ్‌లుగా కొనసాగారు. మొదటగా నారాయణగౌడ్ సర్పంచ్‌గా కొనసాగగా, తర్వాత ఆయన భార్య బకులావతి సర్పంచ్‌గా పని చేశారు. వీరి తర్వాత వీరి తనయుడు మేఘనాథ్ గౌడ్ సర్పంచ్‌గా పని చేసే అవకాశం కల్పించారు. ఆ గ్రామానికి తల్లి, తండ్రి, తనయులు ముగ్గురు కూడా సర్పంచ్‌లుగా చేయడం విశేషం.

ఏకగ్రీవాల కోసం కసరత్తు

» రంగంలోకి నాయకులు

కులకచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లను ఏకగ్రీవం చేసుకునేందుకు తీవ్ర కసరత్తు జరుగుతోంది. పలు గ్రామాల్లో బడి, గుడికి నిధులు ఇస్తే ఏకగ్రీవం చేస్తామని గ్రామస్థులు తీర్మానాలు చేస్తున్నారు. నామినేషన్లు వేసేందుకు రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో గ్రామాల్లో రాజీకి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సొంత గ్రామమైన తిరుమలాపూర్‌లో సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసేందుకు ఆయన సోదరుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాస్‌రెడ్డి రంగంలోకి దిగారు. మండల పరిధిలో ఆయనకు పట్టు ఉంది. తిరుమలాపూర్ ఏకగ్రీవమైతే చుట్టుపక్కల గ్రామాలు సైతం ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. అదేవిధంగా తండాల్లో సైతం ప్రజలు ఏకగ్రీవం వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో ఏడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా ఈసారి అధికంగా ఏకగ్రీవమయ్యే అవకాశం కనిపిస్తోంది.

పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ బందోబస్తు



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్

ఆమనగల్లు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): డిసెంబరు 14న జరుగనున్న పంచాయతీ ఎన్నికలకు ఆమనగల్లు మండలంలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. పోలీసుస్టేషన్‌లో ఆదివారం ఎన్నికల బందోబస్తు వివరాలను ఎస్ఐ వివరించారు. మండలంలో 13పంచాయతీల్లో ఎన్నికలకు భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మంగళపల్లి, మేడిగడ్డ, కోనాపూర్, పోలెపల్లి, శెట్టిపల్లి గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని చెప్పారు. అదనపు బలగాలను మోహరిస్తామని చెప్పారు. గతంలో గొడవల్లో భాగస్వాములను, రౌడిషీటర్లను తహసీల్దార్ వద్ద బైండోవర్ చేస్తామన్నారు. పోటీలో నిలిచే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని పాటించాలని ఎస్ఐ వెంకటేశ్ కోరారు.

సొంత డబ్బుతో యూజీడీ పనులు



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కాలనీవాసులు

మొయినాబాద్ రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని అధికారుల చుట్టూ తిరిగి వేసారిన కాలనీవాసులు సొంతంగా డబ్బులు పోగేసుకొని మురుగు కాలువల నిర్మాణానికి పూనుకొని ఆదివారం భూమిపూజ చేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధి భరద్వాజ కాలనీలో మురుగు కాలువలు సక్రమంగా లేక ఇళ్ల మధ్యనే మురుగు పారుతోంది. అధికారులు సమస్య తీర్చకపోవడంతో కాలనీవాసులే చందాలు వేసుకొని పనులకు శ్రీకారం చుట్టారు. రూ.10లక్షల వరకు ఖర్చయ్యే పనులకు కాలనీలో వాసి కేవీఎంఆర్ శర్మ రూ.5లక్షల విలువైన మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి బి.కుమార్, అదనపు కార్యదర్శి గఫ్ఫార్, అకౌంటెంట్ నర్సింహులు, జహంగీర్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం మేడ్చల్ మండల కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన విశ్వబ్రాహ్మణ సంఘం

మేడ్చల్ టౌన్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): విశ్వబ్రాహ్మణ సంఘం మేడ్చల్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.పద్మాచారి, ఉపాధ్యక్షుడిగా వి.వెంకటేశంచారి, కోశాధికారులుగా సత్యనారాయణచారి, వీరాచారి, సెక్రటరీగా సీహెచ్ భాస్కరాచారి, కార్యవర్గ సభ్యులుగా సానాల రవి చారి, పొత్కనూరి శేఖరచారి, వడ్ల సంతోష్ చారి, తాటికొండ శ్రీనివాసచారి, అనంతోజి ప్రవీణ్ కుమార్ చారిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సత్కరించి అభినందనలు తెలిపారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న తల్లోజు ఆచారి

బీజేపీని అభ్యర్థులను గెలిపించాలి

కడ్తాల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆదరించి గెలిపించాలని పార్టీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తోందని చెప్పారు. కోర్షకుంట తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.



రాజీవ్ గృహకల్ప సమీపంలో నూతనంగా నిర్మించిన దత్తాత్రేయ స్వామి ఆలయం

వేడుకగా గురుదత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

వికారాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజీవ్ గృహకల్ప సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురుదత్తాత్రేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు చేపట్టారు. 28 నుంచి ప్రారంభమైన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు 5వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ ధర్మకర్త, మాజీ కౌన్సిలర్ మురళి తెలిపారు. 4వ తేదీన విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకోవాలన్నారు. నాలుగు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

శాఖాహారం, ధ్యానం ఆరోగ్యకరం

పరిగి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): శాఖాహారం, ధ్యానం ఆరోగ్యకరమని పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి అన్నారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పరిగిలో శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పిరమిడ్ వ్యవస్థాపకులు పత్రీజీ మానవాళి ఆరోగ్యానికి, ఆనందానికి శాఖాహారం, ధ్యానం గురించి చేసిన సేవలు ఎనలేనివన్నారు. బ్రహ్మర్షి పత్రీజి ప్రచారం అభినందనీయమన్నారు. నిత్యం ధ్యానం చేయడం వల్ల మనిషి మానసిక ప్రశాంతతతో జీవించగలుగుతారని చెప్పారు. పత్రీజీ నిర్వహించే కార్యక్రమాలకు తనవంతుగా సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యానప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శంకర్, కడ్తాల్ ట్రస్టీ లక్ష్మి, కృష్ణ, ప్రవీణ్, సునీత, తిరుపతయ్య, వెంకటరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పటేల్ విజయ్ కుమార్

తాండూరు రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాబోయే రోజుల్లో చిట్టిఘనాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్టిఘనాపూర్ గ్రామానికి చెందిన పటేల్ విజయ్ కుమార్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు ఆదివారం ఏకగ్రీవం కావడం పట్ల వారంతా తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఆయన గ్రామ పంచాయతీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తామన్నారు.



తాండూరు న్యూ నలంద హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాండూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని న్యూ నలంద హైస్కూల్‌లో 2004-05 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అప్పట్లో బోధించిన ఉపాధ్యాయులు చంద్ర మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డితో పాటు మిగతా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 20ఏళ్ల తర్వాత కలిసిన వీరంతా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతో పాటు ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ఆదుకోవాలి



విజేతలకు బహుమతి అందజేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎలిమినేడులో ఇటీవల జరిగిన ఈపీఎల్ సీజన్-8 క్రికెట్ పోటీలో విజేత టీంకు ఆదివారం రాత్రి ట్రోఫీ అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో క్రికెట్‌లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులున్నారని, వారిని ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీష్, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, నాయకులు బి.మహేష్, వెంకటేష్, శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

అశ్రునయనాల మధ్య బ్రహ్మయ్య అంత్యక్రియలు

యాచారం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సీపీఎం మండల సీనియర్ నాయకుడు పెండ్యాల బ్రహ్మయ్య అంత్యక్రియలు ఆదివారం జరిగాయి. గాండ్లగూడ నుంచి యాచారం అంబేద్కర్ విగ్రహం వరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పి.యాదయ్య బ్రహ్మయ్య పాడె మోశారు. ప్రజానాట్య మండలి కళాకారులు బ్రహ్మయ్య చేసిన గుర్తు చేస్తే పాటల రూపంలో ఆలపించారు. వందలాది మంది జనం, పార్టీ శ్రేణులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.భాస్కర్, చుక్క రాములు, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి నర్సింహ, నాయకులు కె.భాస్కర్, భూపాల్, పి.జంగారెడ్డి, కె.రమేష్‌గౌడ్., బి.మధుసూదన్‌రెడ్డి, నర్సింహ, పి.అంజయ్య, మస్కు అరుణ, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మయ్య పాడె మోస్తున్న జాన్‌వెస్లీ, యాదయ్య →



తొలిరోజు ఉత్సాహంగా నామినేషన్లు

రెండో విడత పంచాయతీ సమరం



కడ్తాల: రావిచెడ్‌లో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి డాక్టర్ శ్రీనివాస్

ఆమనగల్లు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి):రెండో విడత పంచాయతీ ఎన్నికలకు ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. డిసెంబరు 14న జరిగే ఎన్నికలకు ఆమనగల్లు మండలంలో నాలుగు, కడ్తాల మండలంలో 7, తలకొండపల్లి మండలంలో 11 నామినేషన్ క్లస్టర్లను ఏర్పాటు చేశారు. మూడు మండలాల్లో 69 సర్పంచ్, 594 వార్డు సభ్యుల పదవులకు ఆర్వోలు నామినేషన్లు స్వీకరించారు. ఆమనగల్లు మండలంలో 13 పంచాయతీలకు గాను 11 మంది సర్పంచ్‌కి, 17మంది వార్డు సభ్యులకు నామినేషన్లు వేశారని ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. తలకొండపల్లి మండలంలో 32 పంచాయతీలకుగాను సర్పంచ్ పదవులకు 12 మంది, వార్డు సభ్యులకు 15 మంది నామినేషన్ వేశారని ఎంపీడీవో శ్రీకాంత్ తెలిపారు. కడ్తాల మండలంలో 24 పంచాయతీలకు సర్పంచ్ పదవులకు 27 మంది, వార్డు సభ్యులకు 47 మంది నామినేషన్లు వేశారని ఎంపీడీవో సుజాత తెలిపారు. కాగా నామినేషన్ కేంద్రాల వద్ద సీఐలు జానకిరాంరెడ్డి, గంగాధర్‌ల ఆధ్వర్యంలో ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మండలాల ఎస్‌ఐలు వెంకటేశ్, శ్రీకాంత్, వరప్రసాద్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు కుసుమ మాధురి, సుజాత, శ్రీకాంత్ నామినేషన్ల కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ఆర్వోలకు సూచనలు చేశారు. పలు నామినేషన్ కేంద్రాలను శంషాబాద్ డీసీపీ రాజేశ్, షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ పరిశీలించారు.

శంకర్‌పల్లి: మండలంలోని మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థులు 16మంది, వార్డు అభ్యర్థులు 33మంది నామినేషన్ వేశారు. నార్సింగి ఏసీపీ రమణగౌడ్ మహారాజ్‌పేట్ క్లస్టర్‌లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.



శంకర్‌పల్లి: టంగటూరులో నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సురేష్‌బాబు, ఎంపీడీవో వెంకయ్యగౌడ్

ప్రత్యేకాధికారి సురేష్‌బాబు, ఎంపీడీవో వెంకయ్యగౌడ్ మోకిల, టంగటూరు క్లస్టర్లను పరిశీలించారు.

షాబాద్: గ్రామ పంచాయితీ రెండవ విడత ఎన్నిక నామినేషన్లు షాబాద్ మండలంలో ఆదివారం 11 క్లస్టర్లలో 41 పంచాయతీలరే నామినేషన్లు స్వీకరిసున్నారు. తొలి రోజు సర్పంచ్ అభ్యర్థులు 32 మంది, 352 వార్డు పదవులకు 53మంది నామినేషన్ వేశారు. ఎంపీడీవో అపర్ణ ప్రక్రియను పరిశీలించారు. చేవెళ్ల ఏసీపీ కిషన్, షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్‌ఐలు రమేష్, సతీష్‌కుమార్, శంకర్‌రెడ్డిలు బందోబస్తు నిర్వహించారు.

మొయినాబాద్ రూరల్: మండలంలో 19 పంచాయతీలు, 166 వార్డులున్నాయి. మొదటి రోజు 25మంది సర్పంచ్ అభ్యర్థులు, 53మంది వార్డు పదవుల అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో సంధ్యారాణి తెలిపారు. కనకమామిడి నామినేషన్ కేంద్రాన్ని రాజేంద్రనగర్ అదనపు డీసీపీ కె.శ్రీనివాస్‌రావు, చేవెళ్ల ఏసీపీ కిషన్ సందర్శించారు. వారితో సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.



చేవెళ్ల: ఈర్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ముత్తంగి లావణ్య



షాబాద్: చందన్‌వెల్లిలో నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న నాయకుడు మధుసూదన్‌రెడ్డి

చేవెళ్ల: మండలంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్లు తొలి రోజు ప్రశాతంగా నిర్వహించారు. మండలంలో 25 పంచాయతీలకు 24 మంది సర్పంచ్ అభ్యర్థులు, 218వార్డు పదవులకు 76మంది నామినేషన్లు వేశారని ఎంపీడీవో హిమబిందు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులు తమ బలంగంతో గ్రామాల్లో ర్యాలీగా తరలివచ్చారు. నామినేషన్ కేంద్రాల వద్ద సీఐ ఉపేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



షాబాద్‌లో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో అపర్ణ



ఆమనగల్లు: ఆకుతోటపల్లి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేస్తున్న నిట్ట నారాయణ



ఆమనగల్లు: రాంనుంతలలో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేస్తున్న సోమ్లనాయక్



ఆమనగల్లు : చింతలపల్లి సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తున్న కొప్పు యాదయ్య



మొయినాబాద్ రూరల్: నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహిస్తున్న నాగిరెడ్డిగూడ సర్పంచ్ అభ్యర్థి పద్మసంజీవరెడ్డి

డీసీసీ ఉపాధ్యక్షుడికి మాతృ వియోగం

● నివాళులు అర్పించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



భారతమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తదితరులు



చేవెళ్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి తల్లి భారతమ్మ(78) గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. భారతమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఈ నెల 29న నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ ఆదివారం భారతమ్మ గుండెపోటుకు గురై మరణించారు. భారతమ్మ చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డికి స్వయాన అత్త. భారతమ్మ మృతదేహాన్ని పట్టణంలోని ఆగిరెడ్డి నివాసానికి తెచ్చారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్ వేర్వేరుగా భారతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆగిరెడ్డికి, శైజలాఆగిరెడ్డిలకు ధైర్యం చెప్పి సానుభూతిని వ్యక్తపరిచారు. కాగా సోమవారం చేవెళ్లలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మండల ప్రజలు, ఆయా పార్టీల నాయకులు నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యే పాటు ఎపీఎస్ ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేందర్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు నివాళులు అర్పించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కందుకూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన పుట్లగారి కుమార్ 2005-2006 విద్యా సంవత్సరంలో కందుకూరులోని ఆదర్శ జూనియర్ కళాశాలలో చదివాడు. కొన్ని రోజుల క్రితం అతడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు ఆదివారం కుమార్ కుటుంబ సభ్యులకు రూ.60వేల నగదును అందజేశారు. కుమార్ భార్య పూర్ణ మాట్లాడుతూ.. తన భర్తకు ఇలాంటి స్నేహితులు ఉండడం గొప్ప విషయం అన్నారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, రామకృష్ణ, కె.ప్రభాకర్, రవి, జె.రాజు, పి.మహేందర్, టి.వీరస్వామి, కె.బల్వంత్ ఉన్నారు.

ఫరూఖ్‌నగర్ మండలంలో సర్పంచ్ అభ్యర్థులు 222 మంది

● వార్డు పదవులకు 1,074 మంది పోటీ

షాద్‌నగర్‌రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలంలోని 47 గ్రామ పంచాయతీలకు స్క్రూటిని తర్వాత సర్పంచ్ అభ్యర్థులు 222 మిగిలినట్లు ఎంపీడీవో బన్సీలాల్ ఆదివారం తెలిపారు. వార్డు అభ్యర్థులు 1,094 మంది ఉన్నారని తెలిపారు. అధికారికంగా ఉన్న అభ్యర్థులపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సోమవారం నుంచి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. విచారణ అనంతరం తుది అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

చౌదరిగూడ మండలంలో సర్పంచ్ బరిలో 120 మంది

చౌదరిగూడ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో 24 గ్రామ పంచాయతీలకు 120 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సర్పంచ్‌లుగా పోటీ చేసేందుకు 146 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఆదివారం నిర్వహించిన స్క్రూట్నీని అనంతరం 120 మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు ఓకే చేసినట్టు తెలిపారు. అలాగే మండలంలో అన్ని పంచాయతీల్లో ఉన్న 204 వార్డులకు స్థానాలకు 479 మంది సభ్యులు నామినేషన్లు వేశారని తెలిపారు. అయితే నాలుగు నామినేషన్లను తిరస్కరించినట్టు చెప్పారు. 475 మంది వార్డు సభ్యులు బరిలో నిలిచినట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అయితే అభ్యర్థుల నామినేషన్ల విత్‌డ్రా ప్రక్రియ అనంతరం నికరంగా అభ్యర్థుల సంఖ్య తేలుతుందన్నారు.

అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

కొత్తూర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలకు వేసిన అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల అధికారులు ఆదివారం పరిశీలన చేశారు. మండలంలో 12 గ్రామ పంచాయతీలకు 54మంది సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారు. వార్డు సభ్యుల్లో రెండు తిరస్కరణకు గురయ్యాయి. సోమవారం అభ్యంతరాలు తెలపొచ్చని ఎంపీడీవో అరుంధతి పేర్కొన్నారు.

నేటి నుంచి రాంపూర్‌లో లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

● ఆరు రోజుల పాటు ఉత్సవాలు

● భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు



రాంపూర్‌లోని లక్ష్మీ వేంకటేశ్వరాలయం

తలకొండపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండల పరిధి రాంపూర్‌లో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ఏటా బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. సోమవారం నుంచి డిసెంబరు 6వ తేదీ వరకు కొనసాగే బ్రహ్మోత్సవాలకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల భక్తుల రాక నేపథ్యంలో విశాల వసతులు కల్పిస్తున్నారు. చరిత్ర కలిగిన ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనులపండువగా నిర్వహిస్తారు. ఆరు రోజుల పాటు ఇక్కడ జాతర ఘనంగా కొనసాగుతుంది. బ్రహ్మోత్సవాల వివరాలను ఆలయ ఛైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి స్నేహలత వివరించారు. డిసెంబరు 1న అంకురారోహణం, 2న ధ్వజారోహణం, 3న తిరుకల్యాణం, అన్నదానం, 4న భజన పోటీలు, రథోత్సవం, 5న దోపోత్సవం, బండ్లు తిరుగుట, 6న చక్రతీర్థం, గరుడ సేవ, నాగబలి కార్యక్రమాలు ఉంటాయని 4న నిర్వహించే భజన పోటీల విజేతలకు మొదటి బహుమతి, రూ. 10,116, రెండో బహుమతి రూ. 5116, మూడో బహుమతి రూ.2516 అందజేస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పవన్ కుమార్‌రెడ్డి, స్నేహలత కోరారు.



ఆలయంలో కొలువైన లక్ష్మీవేంకటేశ్వర స్వామి మూల విరాట్

మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి ఎమ్మెల్యే బాసట



పరిశ్రమ యజమానితో చర్చలు జరుపుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్/నందిగామ నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఓ పరిశ్రమ కార్మికుడు అనారోగ్యంతో మృతిచెందగా మృతుడి కుటుంబానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాసటగా నిలిచారు. కార్మికుడు ఎలా చనిపోయాడో తెలుసుకున్నారు. పరిశ్రమ యజమానికి కలిసి ఆ కుటుంబ సభ్యులతో కలిసి చర్చించి అప్పటికప్పుడే రూ.12లక్షల పరిహారం ఇప్పించారు. దహన సంస్కారాలకు ఎమ్మెల్యే స్వయంగా రూ.25వేలు అందజేసి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచి కార్మికులు, ఇటు గ్రామ ప్రజల మన్ననలు పొందారు. వివరాల్లోకి వెళ్తే.. నందిగామ మండలం వీర్లపల్లికి చెందిన ఇటుకపల్లి బాలయ్య(55) అప్పారెడ్డిగూడలోని ఆల్కో పరిశ్రమలో 12ఏళ్లుగా కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే కొంత కాలంగా అతడు అనారోగ్యంతో ఉన్నా కుటుంబ పోషణకు విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం బాలయ్య మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బాలయ్య మృతదేహంతో పరిశ్రమ వద్ద 3గంటలపాటు ఆందోళన నిర్వహించారు. కార్మికుడి మృతికి పరిశ్రమ యాజమాన్యమే కారణం అని, అతడి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. యాజమాన్యం దిగిరాకపోవడంతో స్థానికులు ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే అక్కడికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం ఆల్కో పరిశ్రమ యజమాని ఎండీ హస్నేన్‌తో చర్చలు జరిపారు. అనారోగ్యంతో ఉన్నా పరిశ్రమలో విధులు నిర్వహించాడని, ఇప్పుడు అతడు చనిపోవడంతో కుటుంబం రోడ్డున పడుతున్న కారణంగా పరిహారం చెల్లించాలని కోరారు. దీనికి అంగీకరించిన హస్నేన్ బాలయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ. 12లక్షల సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాలకు తక్షణ సాయం కింద రూ.25వేలిచ్చారు. మృతుడి కుటుంబానికి సాయమందేలా చూసిన ఎమ్మెల్యేకు కార్మిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల సంబంధీకులకు చేయూత



శివకు ఆర్థికసాయమందిస్తున్న అనిరుద్రారెడ్డి

యాచారం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపట్లకు చెందిన దంపతులు మల్లేష్, సంతోషలు ఇటీవల అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. కాగా వారి కుమారుడు శివకు ఆదివారం జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనిరుద్రారెడ్డి రూ.5వేల నగదు అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



చౌదరిగూడలో అయ్యప్ప స్వామి అభిషేకంతో ప్రత్యేక పూజలు

చౌదరిగూడ, నవంబరు30(ఆంధ్రజ్యోతి):జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో గురుస్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహా పడిపూజ అయ్యప్ప మాలధారులు, భక్తుల కోలాహలం మధ్య వైభవంగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప.. స్వామి నామాస్మరణతో చౌదరిగూడ మార్మోగింది. ఈ నేపథ్యంలో నారాయణపేట్ జిల్లా కచేరి బృందం అయ్యప్పస్వామి కార్తీక చారి ఆలపించిన భక్తి గీతాలతో అయ్యప్ప మాలధారుల శరణగోషతో చౌదరిగూడలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం ఆకారపు సుమతమ్మ యాదగిరి దంపతులు అన్నదాన కార్యక్రమాని చేట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు మచ్చ సుధాకర్‌రావు, అంజనేయులు, బాబీ, ప్రకాశ్, వాసు, చంద్రశేఖర్, వ్యాపారవేత్త ఆకారపు నాగరాజు శేఖర్, చంద్రబాబు గౌడ్, జబ్బార్, గోపాల్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.



భజనలు ఆలపిస్తున్న అయ్యప్ప భక్తులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనాన్ని జరుపుకున్న మేడిపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

యాచారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాచారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం బొంగులూర్ సమీపంలోని ట్రీటాప్ రిసార్ట్స్‌లో సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఆనాటి వారి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తమ ఆనాటి సహచరులను కూడా పూలమాలలు, శాలువాలతో సత్కంరించుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామని వారు తెలిపారు.

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు : సీఐ

మాడ్గుల. నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. నాగిళ్ల, కొల్కులపల్లి, బ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి గ్రామాల్లో బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో ఆదివారం పోలీసు బృందం దాడులు నిర్వహించింది. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పేరొందిన హోమ్ ఫైనాన్స్ కంపెనీ వారు శ్రీ పల్లోళ్ల నవీన్ రెడ్డి తండ్రి పి. నర్సింహా రెడ్డి, వయసు సుమారు : 41 సంగరాలు, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగి, నివాస ఇంటి నం.3-65, మల్లికార్జున కాలనీ, షాద్ నగర్ టౌన్, ఫరూక్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509216 వారికి రుణం ఇవ్వడానికి ఉద్దేశిస్తున్నారని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారం ఇవ్వడమైనది. ఎస్.ఆర్.ఓ. ఫరూక్‌నగర్ వద్ద నమోదైన నమోదిత విక్రయ డీడ్ నం. 13243/2024, తేది. 21.09.2024 ప్రకారం దిగువ తెలిపిన ఆస్తికి తానే పూర్తి యజమానినని ఆయన క్లెయిమ్ చేస్తున్నారు.

సదరు ఆస్తికి సంబంధించి ఎవరేని వ్యక్తి/వ్యక్తులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, బ్యాంకులు ఏదేని హక్కు, టైటిల్, క్లెయిమ్ లేదా అభ్యంతరం కలిగియున్నచో, ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి పదిహేను (15) రోజుల్లోగా వారి క్లెయిమ్‌కు తగిన డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకం దారును సంప్రదించగలరు. పదిహేను రోజుల కాలం తర్వాత ఎటువంటి క్లెయిమ్‌లు ఏవిధంగానూ అనుమతించబడవు.

షెడ్యూలు ఆస్తి : తెలంగాణ, రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా, ఫరూక్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూక్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫరూక్‌నగర్ గ్రామం వద్ద గల సర్వే నం.238లో 106.00 చ.గజాలు లేదా 88.62 చ.మీ.ల విస్తీర్ణంతు సమానమైన ఖాళీ ప్లాట్ నం.37 కలిగిన భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.36, **దక్షిణం:** ప్లాట్ నం.38, **తూర్పు:** 20-0 వెడల్పు రోడ్, **పశ్చిమం:** ప్లాట్ నం.50

సం/- ఎల్.వి. విజయ్ శంకర్, అసోసియేట్స్, ప్లాట్ నం.జి-1, టింబు ఎన్‌క్లేవ్, మోతీ నగర్, హైదరాబాద్-18. సెల్ నం.9866469109

కాసుల వేట!

(5వ పేజీ తరువాయి)

చేసే అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. కోటి రూపాయలు వెచ్చించేందుకైనా సిద్ధమవుతున్నారు. ఎన్నికల ఖర్చుకు భూములను తనఖా పెట్టి కోట్ల రూపాయలు అప్పులు చేస్తున్నారు. మరికొందరు బంగారు ఆభరణాలను కుదువ పెడుతున్నారు. శివారు ప్రాంతాలైన హాజీపల్లి, ఎలికట్ట, లింగారెడ్డిగూడ, కిషన్‌నగర్, నాగులపల్లి, రాయికల్, నందిగామ మండలం నందిగామ, వీర్లపల్లి లాంటి పంచాయతీలు, అలాగే చేవెళ్ల జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పంచాయతీల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది. షాద్‌నగర్ శివారులో ఈ మధ్య కాలంలో అనేక భారీ పరిశ్రమలు వెలిసి భూములకు డిమాండ్ ఉంది. పెద్ద ఎత్తున భూములు కొన్న రియల్ సంస్థలు ఇప్పుడిప్పుడే వెంచర్లను ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి. వీటికి గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. తద్వారా ఆదాయం బాగానే వస్తుంది. దీంతో శివారు ప్రాంతాల్లోని పంచాయతీలలో పోటీ చేయడానికి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు డబ్బులు ఖర్చు చేయడానికి కూడా వెనుకాడటం లేదు.

ఉపసంహరించుకుంటే భారీ నగదు

శివారు గ్రామ పంచాయతీల్లో ఓ మోస్తరు పలుకుబడి ఉన్న నాయకులు వేసిన నామినేషన్లను ఉపసంహరించుకుంటే భారీగా నగదు ముట్టచెప్పేందేరే కొందరు అభ్యర్థులు సిద్ధపడుతున్నారు. నామినేషన్ దాఖలు నుంచే వారిపై ఒక నజన్ పెట్టారు. గ్రామంలో వారికి ఉన్న పలుకుబడి, డబ్బుల గురించి ఆరా తీస్తున్నారు. 100 నుంచి 150 ఓట్లు పడే అవకాశం ఉంటే వారిని చేరదీస్తున్నారు. వారు అడిగినంత ఇచ్చి నామినేషన్‌ను ఉపసంహరించుకునేలా చేసేలా మధ్యవర్తుల ద్వారా మంతనాలు జరుపుతున్నారు. పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డుమెంబర్లను ఏకగ్రీవం చేసేలా ప్రధాన పార్టీలు తమ ప్రయత్నాలు మొదలు పెట్టాయన్న సమాచారం.

డబ్బుతో వచ్చే విజయానికి విలువ ఉండదు



ఎన్నికల్లో డబ్బులు పంచి గెలిస్తే అది గెలుపే కాదు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విలువలు మరింత దిగజారుతాయి. డబ్బులు పంచి గెలిచిన వ్యక్తి తిరిగి ఎంతసేవు ఆ డబ్బులను సంపాదించుకోవడం పైనే దృష్టి సారిస్తాడు. దీంతో గ్రామాల అభివృద్ధి మరింత కుంటుపడుతుంది. ఓటర్లు కూడా పనిచేసే వారికే పట్టం కట్టాలి. ఓటుకు నోట్లు తీసుకోవద్దు. విలువలతో కూడిన రాజకీయం చేస్తేనే అంబేడ్కర్, ఎన్టీఆర్ తదితర మేధావుల ఆశయాలు నెరవేరుతాయి.

\- బక్కని నర్సింహులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు

అభిమానంతో గెలవాలి



నేను మా గ్రామం పెద్ద ఎల్కిచర్ల నుంచి 2006లో సర్పంచ్ పోటీ చేశాను. ఎలాంటి డబ్బులు పంపిణీ చేయకుండా కేవలం ప్రజల అభిమానంతోనే గెలిచాను. కానీ నేడు ఓటుకు నోటు అన్న సూత్రాన్ని తీసుకువచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇలాంటి దుస్సంప్రదాయాన్ని ఓటర్లు కూడా ప్రోత్సహించకూడదు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిని మాత్రమే ఎన్నుకోవాలి. డబ్బులు తీసుకుని ఓటు వేస్తే గెలిచిన వ్యక్తిని గ్రామాన్ని అభివృద్ధి చేస్తారా? లేదా? అని నిలదీసే పరిస్థితి ఉండదు. ఓటర్లు కూడా తమ అభిమాన నాయకుడిని మాత్రమే ఎన్నుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

\- కమ్మరి భూపాలచారి, మాజీ సర్పంచ్, పెద్ద ఎల్కిచర్ల

సమాజంలో మహిళల పాత్ర ప్రధానమైంది



మంజుల రమేష్‌ను సన్మానిస్తున్న పూర్వ శిశు మందిరం బృందం

వికారాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమాజాన్ని సక్రమ మార్గంలో నడపడంలో మహిళల పాత్ర ప్రధానమైందని వికారాబాద్ మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజుల అన్నారు. శిశు మందిర పూర్వ విద్యార్థిని శారదాదయానిధి ఆధ్వర్యంలో ఆదివారం శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన సప్తశక్తిసంగం.. మాతృ మూర్తుల సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ. ఒక కుటుంబంలో సిరి సంపదలు ఉండాలంటే మహిళ చేతిలోనే ఉంటుందన్నారు.